


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 13 నవంబర్ 2025 5 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి
www.suryaa.com


# డిజిటల్ అరెస్ట్



- సైబర్ మోసాల్లో తాజా ట్రిక్ - డిజిటల్ అరెస్టుల పేరిట దోపిడి
- పెరుగుతున్న సైబర్ మోసాలు - అప్రమత్తతే...ఔషధం




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

**డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ల ద్వారా ప్రజలను భయానికి గురిచేసి డబ్బులు వసూలు చేయడం...ఇది కొత్త యుగంలోని "డిజిటల్ అరెస్ట్" ప్యాటర్న్. ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా మార్చి తెచ్చే ఇబ్బంది, తప్పుడు అధికారుల పేరుతో బెదిరింపు, అకౌంట్ ఫ్రాడ్‌లు, పాన్/ఆధార్ వివరాల బదులాట వంటి మోసాలు గత కొన్ని నెలల్లో గణనీయంగా పెరిగాయి. ప్రత్యేకంగా వృద్ధులు, విదేశాల్లో పనిచేసే వ్యక్తులు, ఒంటరి మహిళలు లక్ష్యంగా మారుతున్నట్లు ఫిర్యాదులు సూచిస్తున్నాయి.**

మోసగాళ్లు సాధారణంగా నిజమైన ఏజెన్సీల వైద్యం, పోలీస్ లేదా సైబర్ అధికారుల పేరులను వాడి వీడియో/ఆడియో కాల్ ద్వారా మందగిస్తారు. ఈ ప్రభావంతో బాధితులను ఇంటి నుంచి బయటకు అడుగుతే దాడి చేస్తారేమో అన్న భీతితో డబ్బు పంపించమని ఒప్పిస్తారు. ఎన్నారోజులుగా వికృతమైన సన్నివేశంలో బాధితులు తమ పొదుపు నిధులను నుంచే కోల్పోతున్నారు. సైబర్ నిపుణులు, పోలీసులు, స్థానిక అధికారులు వరుస హెచ్చరికలు చేస్తున్నారు. ఏదైనా కాల్ లేదా మెసేజ్ బెదిరింపుగా ఉంటే కాల్ కట్ చేయండి, డబ్బు పంపొద్దు, అకౌంట్ వివరాలు పంచుకోకండి, స్థానిక సైబర్ క్రైమ్ సెల్ లేదా 1930 (మిగతా 2లో)

### కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగోను

## ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తన ఛాంబర్‌లో కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగోను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మహిళా సమాఖ్య ద్వారా ఆయుర్వేద ఉత్పత్తుల మార్కెటింగ్ కామారెడ్డి జిల్లాలో మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ఒక కొత్త శకానికి నాంది పలికారని అన్నారు. ఆరోగ్యం,ఆదాయం ఆనందం అనే నినాదంతో కామారెడ్డి మహిళా శక్తి అనే బ్రాండ్ తో ఆయుర్వేద ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు కామరెడ్డి జిల్లా సమైఖ్య మండల సమాఖ్యలు ముందుకు రావడం జరిగిందన్నారు .జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా సమాఖ్యలు మహిళా (మిగతా 2లో)

### ప్రభుత్వ వైద్య కళాశాల బిల్డింగ్ పనులను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్‌ను సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని దేవునిపల్లి లో నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించి, సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజి మొత్తం కలియ తిరుగుతూ ప్రధాన కళాశాల భవనం, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్, డైనింగ్ హాల్ భవనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై , వైద్య కళాశాలకు కావలసిన మంచి నీటి వసతి గురించి మిషన్ భగీరథ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు .మార్చి లోగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మధుమోహన్, R&B EE మోహన్ మునిసిపల్ కమిషనర్ కామారెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని డీకొట్టిన లారీ

### -ఇద్దరికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా 44వ జాతీయ రహదారిపై పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటన 44వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వెనక నుంచి లారీ ఢీకొనడంతో కానిస్టేబుల్, హెూంగార్డులకు గాయాలయ్యాయి. కామారెడ్డి మండలం క్యాసంపల్లి శివారులో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున 5.40 గంటలకు పోలీస్ పెట్రోలింగ్ వాహనం యూటర్న్ తీసుకుంటుండగా (మిగతా 2లో)

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి స్పెషల్ డ్రైవ్

## -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, ఎంపీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర




వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని సూచించారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. లాగిన్ విషయంలో, ఇతరాత్ర ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. బిల్లుల చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు లబ్దిదారుల వివరాలు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలి ఉన్నాయా అన్నది పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు అవసరం ఉంటే ఆధార్ అప్డేషన్ చేయించాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. తాను ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి, డీ.ఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మాన సభను విజయవంతం చేయాలి

**సూర్య వేల్పూర్**



నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సలహాదారులుగా నియమించబడినందున వారికి అభినందనలు తెలియజేస్తూ మొట్ట మొదటిసారిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా నేడు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి అన్ని గ్రామ ల గ్రామ శాఖ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణపై ఐదుగురిపై కేసు

## - రిమాండ్ కు తరలింపు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన దొడ్లే గౌరవ్వ అనే మహిళ గత నెలలో మంత్రాలు చేస్తుందనే నేపంతో కుల సంఘ సభ్యులు ఆమెకు రెండు లక్షల 75 వేల జరిమానా విధించి, బలవంతంగా 15 వేలు తీసుకొని, ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే కుల బహిష్కరణ చేస్తామని బెదిరించడంతో బుధవారం ఆమె పోలీసులను ఆశ్రయించింది. విచారణ జరిపిన పోలీసులు ఐదుగురి కుల సభ్యులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.ఎవరైనా కుల బహిష్కరణకు గురిచేసి పంచాయతీలు నిర్వహించి బలవంతంగా డబ్బులు దండగ వేసి వసూలు చేసిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

# జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

**సూర్య కామారెడ్డి/మాచారెడ్డి**



జిల్లా రవాణా అధికారి (DTO) జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, స్థానిక మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ ఎండీ. యాకీనుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు (AMVI) బీ.స్నిగ్ధ , ఎండీ.రఫీ , ఎం.శంకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా AMVI బీ.స్నిగ్ధ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతల స్వీకరణ

**సూర్య మోపాల్**

మోపాల్ మండల ప్రత్యేకాధికారిగా ఆత్మ పీడీ తిరుమల వరప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఉన్న అధికారి గోవింద్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆత్మ పీడీ వచ్చారు. మండల పరిషత్ కార్యాల కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# జాగృతి జిల్లా అధికార ప్రతినిధిగా సంజీవ్

**సూర్య- నవీపేట్**



జాగృతి జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన సంజీవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బుధవారం నియామక పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, రాష్ట్ర కార్మిక సంఘం నాయకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగి తెలంగాణ ఉద్యమకారుడిగా ఆర్టీసీ కార్మికుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన సంజీవ్ ను జిల్లా అధికార ప్రతినిధిగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించడం అభినందనీయం. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవితకు ధన్యవాదాలు తెలుపుతూ, సామాజిక తెలంగాణ కోసం, కార్మికులు, బడుగు బలహీన వర్గాల కోసం తన వంతు పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

# స్వావలంబన దిశగా మండల సమాఖ్య

## - సభ్యులు కట్టుబాట్లు పాటించి స్వావలంబన దిశగా ముందుకు సాగాలి

## - డి ఆర్ డి ఓ సురేందర్

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిఆర్పిల బ్రీఫింగ్ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గౌరవ డిఆర్డిఓ శ్రీ సురేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు సమావేశాలను సక్రమంగా నిర్వహించి, సమాఖ్య నిబంధనలు మరియు కట్టుబాట్లను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి మండల సమాఖ్య, గ్రామ సంఘాలు, చిన్న సంఘాలు ఉన్నత గ్రేడ్‌లో కొనసాగేలా కృషి చేయాలని సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. సభ్యురాళ్లు బ్యాంకులు, స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను జీవనోపాధుల అభివృద్ధికి వినియోగించుకోవాలని, నూతన జీవనోపాధులపై శిక్షణ తీసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువుకు ప్రత్యేకమైన బ్రాండింగ్ రూపొందించుకోవాలని, మార్కెట్‌లో నిలదొక్కుకునే ఉత్పత్తులను సృష్టించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాలు, ప్యాడి సెంటర్లు, సోలార్ బంకులు, పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, పెరటి కోళ్ల పెంపకం వంటి వ్యాపారాలను మహిళలే నిర్వహించగలరని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ప్రతి సభ్యురాలు ఆరోగ్యపరమైన శ్రద్ధ వహించి, ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకుని స్వగృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీమతి విజయలక్ష్మి గారు, డిపిఎం (ఐబి) శ్రీనివాస్ గారు, జిల్లా సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఎపిఎంలు, మండల సమాఖ్య మరియు గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల పై కేసు నమోదు

**సూర్య రెంజల్**

గోదావరిలో అక్రమంగా చేపలు పడుతున్న మత్స్యకారుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఒసేయ్ కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని బోర్గం గ్రామ శివారులో గల గోదావరి నదిలో అక్రమంగా చేపలు పడుతున్నారని జిల్లా ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాయక్ మోయుద్దీన్ కు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేపట్టగా, బోధన్ కు చెందిన కోటయ్య తో పాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన కూలీగా వచ్చిన మత్స్యకారులు గోదావరి నదిలో ఇటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా పాండ్రి, జల్ తో నిషేధించబడిన వాటితో చేపలను పట్టుతున్నారు. వారిని పట్టుకోని తెలపడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రేణుక నగర్‌గా నూతన కాలనీకి నామకరణం

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడ పట్టణంలోని బంజారా భవన్ పరిసరాల్లో ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీకి "రేణుక నగర్" అనే పేరు పెట్టారు. బుధవారం కాలనీ వాసులు స్వయంగా ఈ నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారిపై బోర్డును ఏర్పాటు చేసి,కొబ్బరి కాయ కొట్టి ప్రారంభం చేశారు. అనంతరం పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. కార్యక్రమంలో గడ్డమీది సతీష్ గౌడ్,ర్యాల హను మంత్ రెడ్డి,పసుపుల సాయి, రమేష్,మధుసూదన్ రెడ్డి,దాత్రి మధు,డాక్టర్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా స్థాయి ఖో ఖో టోర్నమెంట్ కం సెలక్షన్ అండర్ 17 మరియు అండర్ 14 బాల బాలికలకు తేదీ 14 ,11,2025 రోజున సెలక్షన్ జరుగునని, తేదీ 15.11. 2025 రోజున జిల్లాస్థాయి ఫైనల్ పోటీలు నిర్వహించబడునని ఈ యొక్క పోటీలు జడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాల కామారెడ్డిలో నిర్వహించబడునని , గర్ల్స్ పాఠశాల పిడి ఒక ప్రకటనలో తెలియజేశారు. అండర్ 14 ఒక స్కూల్స్ నుండి బాలురు 9, బాలికలు 9 మంది విద్యార్థులు మరియు అండర్ 17 లో ఒక స్కూల్ నుండి బాలురు 9, బాలికలు 9 ,మొత్తం ఒక స్కూల్ నుండి 36 మందికి సెలక్షన్ కు రావాలని తెలియజేశారు.

**వేదిక** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కామారెడ్డి.

# ప్రతి విద్యార్థి వివరాలను యూడైస్ లో నమోదు చేయాలి

**- అవసరమైన వారికి బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించాలి**

**- దర్యాపూర్ పాఠశాల,భవిత కేంద్రాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య- నవీపేట్**



ప్రతి విద్యార్థి వివరాలను యూడైస్ లో విధిగా నమోదు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలోని దర్యాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. యూడైస్ లో విద్యార్థుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు. బర్త్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థుల వివరాలను నమోదు చేయలేదని పాఠశాల హెచ్.ఎం హన్మంతరావు తెలుపగా, కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. బర్త్ సర్టిఫికెట్ లేని విద్యార్థులకు వాటిని ఇప్పించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, అవసరమైన వారి ఆధార్ వివ రాలను కూడా అప్డేషన్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. జనన ధృవీకరణ పత్రం కోసం బర్త్ సర్టిఫికెట్ లేని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. దరఖాస్తులు వచ్చిన వెంటనే విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయాలని తహసీల్దార్ వెంకటరమణ కు సూచించారు. ప్రతి విద్యార్థికి సంబంధించి అపార్ జెనరేట్ జరగాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ముఖ గుర్తింపు విధానం ద్వారానే వంద శాతం చేయాలని సూచించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ 100 శాతం ఎఫ్ఆర్ఎస్ అమలయ్యేలా చూడాలన్నారు. కిచెన్ గార్డెన్ నిర్వహణను మెరుగుపర్చాలని, పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న పాత గదులను తొలగించాలని గతంలో ఆదేశించినప్పటికీ ఎందుకు తొలగించలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో కొనసా గుతున్న భవిత కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఉద్దేశించిన ఈ కేంద్రంలో చేపట్టాల్సిన నిర్మాణ పనులను పరిశీలించారు. అన్ని చోట్ల నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిత కేంద్రాల నిర్మాణాలు, మరమ్మతుల కోసం అవసరమైన పక్షంలో జిల్లా యంత్రాంగం ద్వారా కొంత మేరకు అదనపు నిధులను సమకూరుస్తామని అన్నారు. భవిత కేంద్రాల పనితీరు, మరమ్మతులు, నిర్మాణాల ప్రతిపాదనలు, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని, పూర్తి వివరాలతో సమీక్షకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, తాహాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ నాగనాథ్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి, ఉదయ్ కిరణ్, భవిత కేంద్రాల జిల్లా ఇంచార్జి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజిల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. మండలంలోని బోర్గం మరియు నీలా లోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయ రెడ్డి, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, బోధన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, మాజీ సర్పంచులు జావిద్, రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ మొహీనోద్దీన్, కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, రామచందర్, శ్యామ్, విజయ్,మునీర్, అలీముద్దీన్,నిర్మల, స్వరూప, గ్రామ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో రామారెడ్డి లోని ఇసన్నపల్లిలో దక్షిణ భారతదేశంలో ఎంతో పేరుగాంచినటువంటి శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో బుధవారం రోజున అంగరంగ వైభవంగా కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు జరిగాయి , ఇట్టి కార్యక్రమంలో గత వారం రోజుల నుండి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ పూజారుల ఆధ్వర్యంలో భక్తుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తరించారు. ఇట్టి కార్యక్రమంలో గంజి సతీష్ రాంరెడ్డి శేఖర్ బాబు మల్లేష్ కృష్ణ దశరథ్ రెడ్డి కిరణ్ లచ్చిరెడ్డి సత్యనారాయణ శ్రీధర్ ఆర్కే రాజేశ్వర్ రెడ్డి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణకై వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల బిఎల్ఎ నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ ఎస్ ఐ ఆర్ బిఎల్ఎ కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ , ఎథికల్ ఓటింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు .జిల్లా కలెక్టర్ఆశీష్ సగ్వాన్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, ఓటరు జాబితా సవరింపు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, తప్పులు లేకుండా సవరించేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయం చేయాలని సూచించారు.అలాగే ఓటర్లలో అవగాహన కల్పించేందుకు, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు, ఎథికల్ ఓటింగ్ పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత, మహిళలు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లు ఎన్నికల జాబితాలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పై అవగాహన

**సూర్య- నవీపేట్**



మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006, బాల కార్మికులు లేకుండా చూడడం, అక్రమ రవాణా, చట్టబద్ధత లేని దత్తత నేరలు, గ్రామస్థాయి బాల సంరక్షణ కమిటీ బలోపేతం గురించి పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ. తల్లిదండ్రులు లేని విద్యార్థులు, పేద విద్యార్థులు, తమ పిల్లలను చదివించుకోలేని, ఆర్థిక స్తోమత లేని విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మిషన్ వాత్సల్య అని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పేదరికాన్ని అధిగమించి, ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థిక పరంగా అభివృద్ధి సాధించడానికి మిషన్ వాత్సల్య ఉపయోగపడుతుంది కాబట్టి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణ, గణేష్, బాబు, కవిత, సౌమ్య, విజయ కుమారి, సూపర్వైజర్ రాదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాలను ఏర్పాటు చేయండి

**సూర్య- నవీపేట్**



సిపిఎం , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం మిట్టాపూర్, ధర్మారం, మహంతం గ్రామాలలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలతో ఇబ్బందులు పడి ధాన్యాన్ని పండిస్తే, యంత్రాలు దొరకకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి నాయకుడు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీ ద్వారా యంత్రాలను కొనుగోలు చేసి ధనార్జనే దేయంగా పక్క రాష్ట్రాలలో నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాహాసిల్దార్, మండల వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి అలాంటి వారిపై చర్యలు తీసుకొని రైతులకు యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. లేనియెడల రైతాంగంతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మిక సంఘం మండల కన్వీనర్ వసంత్, కెవిపిఎస్ మండల కన్వీనర్ గౌతమ్, భోజన్న, లక్ష్మణ్, మౌలాలి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం గుత్ప గ్రామానికి చెందిన పింకు అనే మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం గుత్ప పింకు (30) అనే మహిళ 20 రోజుల క్రితం తన తల్లిగారి గ్రామానికి వచ్చి వెళ్లగా తన స్వగ్రామమైన డిచ్పల్లి మండలం వేస్లినగర్ గ్రామానికి వెళ్లికపోగా తల్లి లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## మానవ అక్రమ రవాణా పై అవగాహన

**సూర్య- నవీపేట్**




మానవ అక్రమ రవాణా సమస్య ను అరికట్టడానికి సమిష్టి కృషి అవసరమని సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి అన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. మానవ అక్రమ రవాణా ను అరికట్టడానికి సమిష్టి కృషి అవసరమని ఆయన తెలిపినారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరిస్తే మానవ అక్రమ రవాణా ను నిర్మూలించవచ్చని అన్నారు. మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, లైంగిక అక్రమ రవాణా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహోదయ క్లబ్ అధ్యక్షులు సాయరెడ్డి మాట్లాడుతూ. కొందరు వ్యక్తులు చిన్నపిల్లలను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని, వెట్టి చాకిరి, యాచకత్వం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల కోసం చిన్నారులను బలి చేస్తున్నారని, విద్యార్థులు అపరిచితులను నమ్మవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవో గా జనార్ధన్ రెడ్డి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఎంపీఒగా జనార్ధన్ రెడ్డి నియమితులయ్యారు. వీరు కామారెడ్డి పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ పదోన్నతి పొందారు. బుధవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గా విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు.

# గొలుసు దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్ రిమాండ్

**- ఎఎస్పీ చైతన్య రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మహిళా మెడలో నుంచి చైన్ స్నాచింగ్ చేసిన ఓ విద్యార్థిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. నాందేడ్ జిల్లాకు చెందిన రోహిత్ మారుతి అనే విద్యార్థి వెటర్నరీలో సీట్ పొందాడని, ఆన్లైన్ గేమ్కు అలవాటు పడి ఇద్దరు వద్ద అప్పులు చేశాడని తెలిపారు. నంది నుంచి రైల్లో కామారెడ్డి కి వచ్చి వివేకానంద కాలనీ చెందిన కొండా లలిత ఇంటి వద్దకు వెళ్లి నీళ్లు నీళ్లు అడిగి తాగిన అనంతరం మెడలో ఉన్న గొలుసును దొంగిలించారు. స్థానికులు ఎన్సీసీ విద్యార్థులు అనుమానితుని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సీసీ కెమెరాలు ద్వారా




పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుంచి 13 గ్రాముల బంగారం గొలుసు ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ నరహరి ఎస్సై బాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి తదితరులున్నారు. ఆన్లైన్ గేమ్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలి.....ఎ ఎస్పీ ఆన్లైన్ గేమ్లకు యువత దూరంగా ఉండాలని ఎ ఎస్ పి చైతన్య రెడ్డి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్లలో డబ్బులు పోడగొట్టు కుంటున్నారని డబ్బులు పోయిన బాధతో చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడే డబ్బులు పోయిన బాధతో చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడు తున్నారని అలా చేసి జీవితం పాడు చేసుకుని అవకాశం ఉందని పాడు చేసుకుని ఆమె అన్నారు. ఆన్లైన్ గేమ్ల విషయంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలకు పాకెట్ మనీ డబ్బులు ఇచ్చినప్పుడు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు లేదు అని తెలుసు కోవాలని తమ పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు.

## కాలభైరవ స్వామి ఆలయం లో లక్ష దీపార్చన లో కాకడ హారతి వెలిగించిన

# జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత దంపతులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని రామా రెడ్డి మండలం లోని కాల భైరవ స్వామి జయంతి ని పురస్కరించుకొని సోమవారం నుండి కాలభైరవ జయంతి సందర్భంగా, జిల్లావ్యాప్తంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్






నేత దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు మార్గశిర మాసం కృష్ణ పక్షంలో అష్టమి తిథి నీ పురస్కరించుకొని ఈ కాలభైరవ స్వామి ఆలయం లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి నట్లు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత దంపతులు మంగళవారం సాయంత్రం సూర్య మేజర్ న్యూస్ తో చరవాణి లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, పాలు, నల్ల నువ్వులతో అభిషేకం చేయ డం, గుమ్మడికాయ దీపాలు వెలిగించడం వంటివి నిర్వహించినట్లు తెలిపారు మంగళ వారం జరుగుతున్న ప్రత్యేక పూజలు .నైవేద్యాలు: తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తున్నట్లు కాలభైరవ మంత్రాలను జపిస్తున్నారు. గుమ్మడికాయ దీపాలు: మొక్కులు చెల్లించుకోవడానికి గుమ్మడికాయ దీపాలను వెలిగించారు రాత్రి కాగడ హారతిని కూడా వెలిగించినట్లు తెలిపారు శనివారం. రాత్రి 11:08 నుండి ప్రారంభమై, నవంబర్ 12న రాత్రి 10:58 వరకు ఈ తిథి ఉంటుందనీ. అందుకే ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆదివారం రోజున కాలభైరవుడిని ప్రత్యేకంగా ఆరాధిస్తామని. కాలభైరవుడు శివుని రుద్ర అవతారంగా పరిగణించబడతాడుమంత్రం: "ఓం బటుక భైరవయే నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించడం వల్ల ఆయన అనుగ్రహం అందరికీ లభిస్తుందని అన్నారు ఆయన వెంట చింతల శంకర్ నేత కుటుంబ సభ్యులు ఉన్నారు

# నరసన్న పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని నర్సంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలి ంచిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.బుధవారం నర్సంపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలిం చారు .ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయా లనీ,వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికా రులను ఆదేశించారు. అన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు.తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ - గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు .

## లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలి

**- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లక్ష రూపాయలు అందించడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానంలో తులం బంగారాన్ని లబ్ధిదారులకు ఇవ్వాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వేల్పూర్ మండలంలో 87 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించడానికి దరఖాస్తులపై సంతకాలు చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీని బంగారం విష యంపై నిలదీశారు. ఇదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందుకున్న వారందరి కూడా తులం బంగారాన్ని ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని మాత్రమే మేము అడుగుతున్నామని కొత్తగా మేము సృష్టించినది ఏమీ కాదని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ లబ్ధిదారులందరికీ తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు.

## సబ్ జూనియర్ రాష్ట్ర కబడ్డీ క్యాంప్ కి ఎన్నికైన నిజామాబాద్ జిల్లా కబడ్డీ క్రీడాకారులు

**సూర్య ఇందూర్**



సెప్టెంబర్ నెలలో 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ముప్కాల్ లో జరిగిన 35వ సబ్ జూనియర్ బాల,బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి కబడ్డీ క్యాంప్ కి నిజామాబాద్ జిల్లా నుండి ఐదు గురు కబడ్డీ క్రీడాకారులు ఎన్నిక అయ్యారు.

**బాలికల విభాగంలో:-** గౌతమీ,కె.స్నేహ, శిరీష,

**బాలుర విభాగంలో:-** శ్రీనివాస్, ప్రమోద్ లు ఎన్నిక పట్ల నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి భాచుపల్లి లో మొదలవుతున్న జాతీయ స్థాయి కబడ్డీ క్యాంప్ లో పాల్గొననున్నారు అనీ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, కె. గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## నా భర్త ఆచూకీ తెలపండి

**- కువైట్ నుండి మన దేశానికి రప్పించాలని వినతి**

**సూర్య కమ్మర్ పల్లి**



తన భర్త ఆచూకీ తెలపాలని కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు గ్రామానికి చెందిన భూక్య సుగుణ హైదారాబాద్ ప్రవాస ప్రజావాణి ఇంచార్జీ మరియు ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి లను సోమవారం కలిసి తన గోడును వినిపించింది.తన భర్త భూక్య ఈశ్వర్ గత 15 సంవత్సరాల నుండి బతుకు,తెరువు కోసం కువైట్లో పని చేసుకుంటూ 2,3 సంవత్సరాలకు ఒకసారి మన దేశానికి వచ్చి వెళ్ళేవాడని.. అలాగే ఈ సారి కూడా దేశం వస్తున్నానని చెప్పాడు. కానీ 25 రోజుల నుంచి తన భర్త ఫోన్ కలవడం లేదని, తన భర్త ఆచూకీ కనుగొని కువైట్ నుంచి మన దేశానికి రప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించింది. చిన్నారెడ్డి సంబంధిత ఐఎ ఎస్ అధికారితో మాట్లాడి మన దేశ ఎంబస్సి కి సమాచారం ఇచ్చి రప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ ప్రవాస సంఘం సభ్యులు సురేందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**సూర్య బోధన్**

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా బోధన్ మండలంలోని పాండుఫారమ్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశా లలో, కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా విజిలెన్స్ అధికారి మహమ్మద్ జియాద్, ముఫ్తీ పాల్గొని విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థినులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రిన్సిపాల్ పద్మజ పాఠశాల విద్యార్థినుల విద్యా ప్రగతి, విజయాలను వివరించి తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాలను ఏర్పాటు చేయండి

**సూర్య- నవీపేట్**

సిపిఎం , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం మిట్టాపూర్, ధర్మారం, మహంతం గ్రామాలలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలతో ఇబ్బందులు పడి ధాన్యాన్ని పండిస్తే, యంత్రాలు దొరకకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి నాయకుడు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీ ద్వారా యంత్రాలను కొనుగోలు చేసి ధనార్జనే ధేయంగా పక్క రాష్ట్రాలలో నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాహాసిల్దార్, మండల వ్యవ సాయ అధికారులు వెంటనే స్పందించి అలాంటి వారిపై చర్యలు తీసుకొని రైతులకు యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.